నేడు ప్రజావాణి కార్యక్రమం

కేపీహెచ్‌బీకాలనీ, మే 18 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమల బెడద, వీధిదీపాలు, ఇతర ఏ సమస్యలు ఉన్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని వారు తెలిపారు.



ఎమ్మెల్యేకు చెక్కు అందజేస్తున్న దాత పవన్‌కుమార్

దాతల సహకారంతో ఆలయాభివృద్ధి

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, మే 18 (ఆంధ్రజ్యోతి): దాతల సహకారంతో సీతారామాలయాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూకట్‌పల్లికి చెందిన పవన్‌కుమార్ సీతారామాలయానికి మైకిసెట్, 6 స్పీకర్లు, 4లైట్ల కోసం రూ.80వేల చెక్కును ఎమ్మెల్యేకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఆలయ అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు. త్వరలోనే 20 అడుగుల ఆంజనేయస్వామి, గరుత్మంతుడి విగ్రహాలు రామాలయ ముఖద్వారంలో ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.



అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహాబేగం

నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్ల నిర్మాణం

● అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం

అల్లాపూర్, మే 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం కాంట్రాక్టర్‌కు సూచించారు. అల్లాపూర్ డివిజన్‌లోని రాజీవ్‌గాంధీ నగర్‌లో కార్పొరేటర్ సబీహాబేగం ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వీలైనంత త్వరగా ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తేవాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



సామూహిక ఉపనయన కార్యక్రమంలో పాల్గొన్న యువకులు, పురోహితులు

ఘనంగా శంకరమఠం 26వ వార్షికోత్సవం

అల్లాపూర్, మే 18 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్‌లోని మోతీనగర్‌లో శంకరమఠం 26వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం లలిత హోమం కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు జరిగిన సామూహిక ఉపనయన కార్యక్రమంలో యువకులకు ఉపనయన క్రతువు నిర్వహించినట్టు శంకరమఠం ప్రతినిధి సీఎస్ఆర్ మూర్తి తెలిపారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

హైదర్‌నగర్, మే 18 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని, ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవాలని హైదర్‌నగర్ కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ అన్నారు. రీచ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆల్విన్‌కాలనీ ఫేజ్-2 కమిటీ హాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన రీచ్ సూపర్ స్పెషాలిటీ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం వైద్య శిబిరానికి వచ్చిన వారిని పరీక్షించిన వైద్యులు అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, వైద్యులు రామకృష్ణరెడ్డి, సృజనరెడ్డి, అమిత్, వెంకటేశ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, సురభి రమేశ్‌రావు పాల్గొన్నారు.



కోలాటం ఆడుతున్న మహిళలు

కొనసాగుతున్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

హైదర్‌నగర్, మే 18 (ఆంధ్రజ్యోతి): భూసమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు భవ్యాస్ తులసీవనంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం స్వామివారి రథోత్సవం, స్వపన తిరుమంజనం, శ్రీవారి దివ్య కల్యాణ మహోత్సవం, ముత్యాల పందిర ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణ ఏర్పాట్లను తిరుమల తిరుపతి ఆగమ పండితులు ఆనంద్ ప్రసాద్, కృష్ణకుమారి పర్యవేక్షించారు.

● చిత్తారమ్మతల్లి ఆలయాన్ని సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు ఆదివారం దర్శనం చేసుకున్నారు. ఆలయ పండితుడు శ్రీనివాస్ నూతన కమిటీ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు మాధవరం శ్రీనివాస్‌రావు, సుదర్శన్, కృష్ణారావు, శ్రీనివాసరావు, రాజుయాదవ్, శ్రీనివాస్, రవీందర్‌గౌడ్, బాలరాజ్, రాము, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పనిచేసేది ఐదుగురు
పర్యవేక్షణ ఏడుగురు



కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లో స్వీపింగ్ చేస్తున్న కార్మికులు

● మూసాపేటలో 30శాతం దాటని కార్మికుల హాజరు

● పలు కాలనీల్లో పడకేసిన పారిశుధ్యం

కేపీహెచ్‌బీకాలనీ, మే 18 (ఆంధ్రజ్యోతి): మూసాపేట సర్కిల్‌లో పారిశుధ్య పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. కార్మికుల గైర్హాజరుతో పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదు. ఫలితంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కార్మికుల హాజరు 30శాతం కూడా దాటడం లేదు. ఐదుగురు పని చేస్తుంటే వారిని ఏడుగురు అధికారులు పర్యవేక్షిస్తుండడంపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. పరిసరాల పరిశుభ్రత గురించి అధికారులు ఇచ్చే ప్రసంగాలే తప్ప క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదంటూ ప్రజలు వారిపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. అధికారులు స్పందించి కార్మికుల సంఖ్యను పెంచాలని కోరుతున్నారు.

అపరిశుభ్రంగా వీధులు..

మూసాపేట్ సర్కిల్‌లో పరిధిలో పారిశుధ్యం పడకేసింది. రోజుల తరబడి చెత్తాచెదారం పేరుకుపోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో మూసాపేట సర్కిల్ పరిధిలోని కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, అల్లాపూర్, మూసాపేట్, ఫతేనగర్ డివిజన్లలోని పలు కాలనీలు అపరిశుభ్రంగా మారాయి. ఆకస్మిక తనిఖీలు చేపట్టాల్సిన అధికారులు వేసవి అనుకున్నారో ఏమో తెలియదు కానీ కార్యాలయాల్లో కుర్చీలకే పరిమితం అయ్యారు. దీంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైంది. కాస్ట్ కటింగ్ పేరుతో రెండు నెలల క్రితం జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్, కూకట్‌పల్లి సర్కిల్, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో పనిచేసే స్వీపింగ్ కార్మికులను తొలగించారు. దీంతో కార్యాలయాలు కూడా అపరిశుభ్రంగా మారాయి.



ఫుట్‌పాత్‌పై పేరుకుపోయిన చెత్త

తక్కువ మందితోనే పని..

జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ పరిధిలో ఒక్కో ఎస్ఎఫ్ఏ కింద మూడు గ్రూపులు 21 మంది కార్మికులు పనిచేయాల్సి ఉండగా.. కేవలం ఐదుగురు మాత్రమే పనిచేస్తున్నారు. వీరిపై పర్యవేక్షించే వారు మాత్రం గ్రూప్ లీడర్, ఎస్ఎఫ్ఏ, ఎస్ఆర్‌పీ/జవాన్, శానిటరీ సూపర్ వైజర్, ఏఎంవోహెచ్, డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ ఇలా ఏడుగురు ఉండడం గమనార్హం. కొన్ని ప్రాంతాల్లో కార్మికుల హాజరు 30శాతం కూడా దాటడం లేదు. జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం కనీసం 75శాతానికి తగ్గకుండా చూడాలని ఆదేశాలు ఉన్నా ఇక్కడ పట్టించుకునే నాథుడే కరవయ్యారు. దీంతో పనిభారమంత తమపైనే పడుతుందని కొందరు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని భారం తట్టుకోలేక కొందరు పారిశుధ్య కార్మికులు కంటతడి పెట్టుకుంటున్నారంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. "మా సార్లకు నచ్చిన వారికైతే సెలవులిస్తారు.. నచ్చని వారికి సెలవులివ్వరు. ఆ పని ఈ పని ఏమైందంటూ చుక్కలు చూపిస్తున్నారని" కేపీహెచ్‌బీ డివిజన్‌లో పనిచేస్తున్న ఓ కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విధులకు అందరూ హాజరయ్యేలా చూడాలని, కార్మికులపై పనిభారం తగ్గించాలని పలువురు కోరుతున్నారు.

విధులకు రాని కార్మికులకు నోటీసులు ఇచ్చాం

సర్కిల్ పరిధిలో అనధికారికంగా విధులకు హాజరుకాకుండా ఉన్న వారిని గుర్తించి ఇటీవల 50 మందికి నోటీసులు ఇచ్చాం. వారం రోజుల్లో వివరణ ఇవ్వకపోతే శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగిస్తామని చెప్పాం. క్షేత్ర స్థాయిలో పరిశీలించి కార్మికులతో మాట్లాడి హాజరు శాతం పెంచే దిశగా కృషి చేస్తాం.

- డా.కార్తీక్, ఏఎంవోహెచ్, మూసాపేట్ సర్కిల్

జీహెచ్ఎంసీపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

● మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

● ఓల్డుబోయినపల్లిలో పార్టీ కార్యాలయం ప్రారంభం



మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

ఓల్డుబోయినపల్లి, మే 18 (ఆంధ్రజ్యోతి): రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఓల్డుబోయినపల్లిలో ఏర్పాటు చేసిన డివిజన్ పార్టీ కార్యాలయాన్ని ఎంపీ ఈటల రాజేందర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయం రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తూ.. హైదరాబాద్ మహానగరంలో పార్టీకి బలమైన పట్టుకొమ్మలా ఉందన్నారు. ప్రజలకు ఏ ఆపద వచ్చిన తామున్నామని భరోసానిచ్చి అండగా నిలిచేందుకే ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. సంవత్సరాల క్రితం హస్మత్‌పేట చెరువు కట్ట సమీపంలో పేదలు బస్తీలను ఏర్పాటు చేసుకుని జీవిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో ఆ ఇండ్లను కూల్చివేయాలని చూసినప్పుడు వారికి పార్టీ అండగా నిలిచిందని ఈటల గుర్తు చేశారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనతో ప్రజలు, సొంత పార్టీ నాయకులు విసిగిపోయారన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు మనుగడ లేదని ఆయన జోస్యం చెప్పారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో 48 డివిజన్‌లను గెలుచుకుని అజేయమైన శక్తిగా ఎదిగిన బీజేపీ, వచ్చే ఎన్నికల్లో జీహెచ్ఎంసీ అధికార పీఠం చేజిక్కించుకోవడం ఖాయమని అన్నారు. ప్రజల కోసం పోరాడే బీజేపీని ప్రజలు ఆశీర్వదించాలని ఎంపీ ఈటల కోరారు. అంతకుముందు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్‌రెడ్డి, తిరుపతియాదవ్, పప్పు పటేల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఫుట్‌పాత్‌పై ఉన్న ఐరన్ సామగ్రి




వృథాగా పడేసిన రేకులు, ఇతర సామగ్రి

నిరుపయోగంగా ఫుట్‌పాత్‌లు




ఫుట్‌పాత్‌పై ఉన్న ఇనుప పైపులు, ఇతర వస్తువులు

ఫతేనగర్, మే 18 (ఆంధ్రజ్యోతి): పాదాచారుల సౌకర్యార్థం నిర్మించిన ఫుట్‌పాత్‌లు నిరుపయోగంగా మారాయి. ఫతేనగర్ డివిజన్ ఓల్డు ఎయిర్ పోర్టు రోడ్డులో లక్షల రూపాయల నిధులను ఖర్చు చేసి నిర్మించిన ఫుట్‌పాత్‌లను కొందరు యథేచ్ఛగా ఆక్రమించేస్తున్నారు. ఈ రోడ్డులో ఉన్న కొందరు వ్యాపారులు దర్జాగా ఫుట్‌పాత్‌లపై తమ వ్యాపారానికి సంబంధించిన మిషనరీలు, ఐరన్ మెటీరియల్‌ను పెట్టడంతో ప్రజలు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి నెలకొంది. బరువైన ఐరన్ మెటీరియల్ కావడంతో ఫుట్‌పాత్‌ల పై పెచ్చులు ఊడి శిథిలావస్థకు చేరుతున్నాయి. కొందరు ఫుట్‌పాత్‌ల గోడలపై మూత్ర విసర్జన చేస్తుండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఈ విషయమై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని పాదాచారులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫుట్‌పాత్‌లను పాదాచారులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



గార్డెన్‌లో పురి విప్పిన నెమలి



కనువిందు చేస్తున్న పక్షులు

బొటానికల్ గార్డెన్‌లో బర్డ్‌వాక్

రాయదుర్గం, మే 18(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బొటానికల్ గార్డెన్‌లో ఆదివారం పక్షుల వీక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని వివిధ ప్రదేశాల నుంచి 18 మంది వీక్షకులు పాల్గొన్నారు. పక్షుల వీక్షణకు వచ్చిన వారికి ప్రాజెక్ట్ మేనేజర్ స్వాగతం పలికారు. వీరు బొటానికల్ గార్డెన్ గురించి, గార్డెన్‌లోని పక్షుల గురించి వివరించారు. బర్డ్‌వాక్‌లో షిక్రా, మగ నెమలి, ఆడ నెమలి, నల్ల యోట్రింత, చిన్న పసరిక, ముఖి పిట్ట, కొంగ, గిజిగాడు, కోకిల, మైన, ఫ్రింగు పక్షి, ఎర్ర తిట్టెటి, జనువాయి వంటి పక్షులను వీక్షించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎకో టూరిజం వి.తనూజ, ప్రాజెక్ట్ మేనేజర్ సుమన్, ఎఫ్ఆర్‌ఓ శ్రీనివాస్, ప్లాంటేషన్ మేనేజర్ లక్ష్మారెడ్డి, హెడ్ నేచురలిస్ట్ అఖిల్, డీఆర్‌ఓ విజయ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదం.. భవనాలకు నోటీసులు

చందానగర్, మే 18(ఆంధ్రజ్యోతి): షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదానికి గురైన రెండు షోరూంలకు జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇటీవల చందానగర్ గంగారం కూడలిలోని సెంట్రో షోరూం, ఆర్‌సీ షోరూంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఫర్నీచర్, విలువైన వస్తువులు కాలిపోయాయి. ఆరు ఫైర్ ఇంజన్ల సాయంతో రెండు రోజుల పాటు అగ్ని మాపక సిబ్బంది శ్రమించాల్సి వచ్చింది. ఈ రెండు షోరూంలకు సంబంధించిన భవనాల అనుమతి పత్రాలను జీహెచ్ఎంసీకి అందజేయాలని వారు నోటీసులు జారీ చేశారు. నాలుగు రోజుల క్రితం నోటీసులు జారీ చేసినప్పటికీ భవనాల యజమానులు స్పందించలేదని ఏసీపీ నాగిరెడ్డి వెల్లడించారు.

● **రహదారిని బాగు చేయండి**



మియాపూర్‌లోని టీకే ఎన్‌క్లేవ్ రహదారి అధ్వానంగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి రోడ్డు బాగుచేయాలని వారు కోరుతున్నారు. - మియాపూర్, మే 18(ఆంధ్రజ్యోతి)

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 40, బజ్జిమిర్చి 35, కాకరకాయ 32, బీరకాయ 35, క్యాబేజీ 13, బీన్స్ 95, క్యారెట్ 28, గోబిపువ్వు 23, దొండకాయ 19, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 17, క్యాప్సికం 47, ఆలుగడ్డ 25, కీర 18, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 75, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడదుంప 26. గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 90, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 30, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

అనుమతి లేకుండానే రోడ్ల తవ్వకం



డ్రైనేజీ పైపులైన్ కోసం తవ్విన రోడ్డు

కేపీహెచ్‌బీకాలనీ, మే 18 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీల్లో కొందరు తమ అవసరాల కోసం జీహెచ్ఎంసీ అధికారుల అనుమతి లేకుండానే రోడ్డును తవ్వుతున్నారు. పని పూర్తయ్యాక కనీసం రోడ్డును తిరిగి నిర్మిస్తున్నారా అంటే అదీ లేదు. రోడ్లపై గుంతలు ఉండడంతో ప్రజలు, వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం ముంబయి జాతీయ రహదారికి సమీపంలో గల బార్ అండ్ రెస్టారెంట్ వెనకాల ఓ భవన నిర్మాణదారుడు డ్రైనేజీ పైపులైన్ కోసం రోడ్డు తవ్వేశాడు. అందుకు జీహెచ్ఎంసీ అనుమతి కూడా తీసుకోలేదు. స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేయగా.. ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ సదరు వ్యక్తి పని పూర్తయిన వచ్చి వెళ్లాడు తప్ప అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు పేర్కొన్నారు. సదరు నిర్మాణదారుడికి ఎటువంటి జరిమాన విధించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారుల అండదండలతోనే భవన నిర్మాణదారులు ఇష్టారాజ్యంగా రోడ్లు తవ్వేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.

తల్లి, కుమార్తె అదృశ్యం



అదృశ్యమైన తల్లి, కుమార్తె

హైదర్‌నగర్, మే 18 (ఆంధ్రజ్యోతి): ఓ వివాహిత కుమార్తెతో కలిసి అదృశ్యమైంది. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ తులసినగర్‌లో వాస శ్రీనివాస్, మాధవి దంపతులు కుమార్తె మానసతో కలిసి సెయింట్ జోసెఫ్ స్కూల్‌కు సమీపంలో నివాసముంటున్నారు. ఈ నెల 17న డబ్బు విషయంలో భార్యభర్తలు గొడవపడ్డారు. ఈ క్రమంలో ఆదివారం మాధవి, కుమార్తె మానసను తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లింది. శ్రీనివాస్ భార్యకు ఫోన్ చెయ్యగా స్విచ్‌ఆఫ్ వచ్చింది. దీంతో భార్య, కుమార్తె కనిపించడం లేదని భర్త శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

యజమాని ఇంట్లో చోరీ

● పనిమనిషిని అరెస్ట్ చేసిన పోలీసులు

మియాపూర్, మే 18 (ఆంధ్రజ్యోతి): యజమాని ఇంట్లో చోరీకి పాల్పడిన పనిమనిషిని మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆమె నుంచి రూ.10లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణ్‌ఖేడ్ మండలం చందకంపల్లి గ్రామానికి చెందిన బాయమ్మ అలియాస్ లక్ష్మి(41) మియాపూర్ మైత్రినగర్ ఫేజ్-1లోని శ్రీశ్రీ టవర్‌లో నివాసం ఉంటున్న కృష్ణకాంత్ ఇంట్లో 10 సంవత్సరాలుగా పనిచేస్తోంది. కొన్ని రోజుల క్రితం బీరువా తాళాలు దొంగలించిన ఆమె అందులో నుంచి 9తులాల బంగారం, 70 తులాల వెండి ఆభరణాలను అపహరించింది. చోరీ చేసిన ఆభరణాలను నారాయణఖేడ్‌లోని ఓ నగల దుకాణంలో విక్రయించేందుకు వెళ్లగా దుకాణం యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన దొంగతనాన్ని ఒప్పుకుంది.

బోరబండ ఎంఎంటీఎస్ రైల్వే సమాచారం

అల్లాపూర్, మే 18 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైల్వే సమాచారాన్ని అధికారులు ఆదివారం వెల్లడించారు. ++ గుర్తు కలిగినవి సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే ఏప్రిల్ 20 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. రైలు రద్దు, సమయసూచికలో మార్పులకు స్టేషన్‌లో సంప్రదించాలని చెప్పారు.

లింగంపల్లి:

ఉదయం 05:57,06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12, మధ్యాహ్నం 12:01&&

సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++, రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++, అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమా:

ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&

సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36, రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు:

ఉదయం 07:20, 08:15, 10:05

సాయంత్రం 16:20++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు: ఉదయం 10:26, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు: సాయంత్రం 17:36

తీవ్రంగా ఆంక్షల ప్రభావం

- బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోకి రాకపోకలపై ఆంక్షలు విధించిన యాజమాన్యం
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న కార్మికులు, వ్యాపారులు
- ఖాళీగా కనిపిస్తున్న వ్యాపార కేంద్రాలు
- ఆలయాలకు భక్తులు వెళ్లలేని పరిస్థితి
- బ్యాంకు, పోస్టాఫీస్‌కు వెళ్లాలన్నా ఇబ్బందులే
- ఆంక్షలపై సడలింపులు ఇవ్వాలని కోరుతున్న ప్రజలు



వినియోగదారులు లేక ఖాళీగా కనిపిస్తున్న దుకాణాలు

ఖేల్‌కాలనీ, మే 18(ఆంధ్రజ్యోతి): భద్రత చర్యల పేరిట బీహెచ్ఈఎల్ యాజమాన్యం తీసుకుంటున్న చర్యలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. యాజమాన్యానికి వేల రూపాయలు డిపాజిట్ చేసి టౌన్‌షిప్‌లో దుకాణాలు, హోటళ్లు ఏర్పాటు చేసుకున్న వ్యాపారులు రోడ్డున పడుతున్నారు. గతంలోనే వారంలో ఒక రోజు షాపులు మూసివేసే నిబంధన ఉండగా.. ఇప్పుడు టౌన్‌షిప్‌లోకి రాకపోకలపై ఆంక్షలు విధించి కాలనీ గేట్లను మూసివేయడంతో వ్యాపారాలు లేక దుకాణాలు వెలవెలబోతున్నాయి. యాజమాన్యం తీసుకుంటున్న భద్రత చర్యల్లో భాగంగా ఈ నెల 9 నుంచి టౌన్‌షిప్‌లోకి ప్రవేశించే పలు రహదారులపై ఆంక్షలు విధించడంతో పాటు మరికొన్ని రహదారులను పూర్తిగా మూసివేశారు. గతంలోనే ఈ నిర్ణయం తీసుకోగా కాలనీవాసులు, కార్మికులు, పరిసర ప్రాంతా ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతతో యాజమాన్యం తమ నిర్ణయాన్ని వాయిదా వేసుకుంది. అయితే దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో తీసుకుంటున్న భద్రత చర్యల్లో భాగంగా బీహెచ్ఈఎల్‌లో సైతం రాకపోకలను కట్టుదిట్టం చేసింది. అశోక్‌నగర్, హెచ్ఐజీకాలనీ, ఎంఐజీకాలనీ ఎస్‌బీహెచ్ రహదారులను పూర్తిగా మూసివేయగా.. మరి కొన్నింటిని కొంత సమయం మేర తెరిచి ఉంచుతున్నారు. దీంతో టౌన్‌షిప్‌లోకి రాకపోకలు సాగించే వారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. ఈ ప్రభావం హోటళ్లు, వ్యాపార కేంద్రాలపై తీవ్రంగా ఉంది.


మూతపడ్డ మార్కెట్ యార్డు

ఆంక్షలపై తీవ్ర వ్యతిరేకత..

బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోకి రాకపోకలపై యాజమాన్యం ఆంక్షలు విధించడంపై కార్మికులు, విశ్రాంతి కార్మికులతో పాటు వ్యాపారులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. భద్రత చర్యల పేరిట యాజమాన్యం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని వాపోతున్నారు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టామని, ఇప్పుడు కనీసం వడ్డీ చెల్లించే పరిస్థితి లేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని ఎస్‌బీఐ, పోస్టాఫీసుకు వచ్చేందుకు ప్రజలు అసౌకర్యానికి గురవుతుండగా.. బీహెచ్ఈఎల్ ఆసుపత్రికి చికిత్సల కోసం వెళ్లే విశ్రాంత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోస్టాఫీసులో మాధ్యాహ్నం రెండు గంటల వరకు మాత్రమే లావాదేవీలు జరుగుతుండగా ఆ సమయాల్లోనే రాకపోకలపై ఆంక్షలు విధించడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వ్యాపారకేంద్రాల్లో వినియోగదారులు లేక ఖాళీగా కనిపిస్తున్నాయి.

ఆలయాలకు తగ్గిన భక్తులు..

దేవాలయాలకు బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ పెట్టింది పేరు. ఇక్కడ ఉన్న దేవాలయాలు మరెక్కడా లేకపోవడంతో ప్రతిరోజూ సాయంత్రం భక్తులతో సందడిగా ఉండేది. ఆంక్షలతో ప్రధాన రహదారులు మూతపడడం, మరికొన్ని రోడ్లకు సమయాన్ని నిర్ధేశించడంతో దేవాలయాలకు భక్తుల తాకిడి పూర్తిగా తగ్గిపోయింది. అలాగే ప్రతి బుధవారం టౌన్‌షిప్‌లోని ఎస్‌బీఐ ఎదుట జరిగే సంతను సైతం మూసివేశారు. దీంతో టౌన్‌షిప్‌వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం ఆంక్షల్లో సడలింపులు ఇవ్వాలని వ్యాపారులు, అర్చకులు, కార్మికులు కోరుతున్నారు.


భక్తులు లేక వెలవెలబోతున్న దేవాలయం


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మియాపూర్, మే 18(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు చేయించుకుంటూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న నలుగురికి మంజూరైన రూ.2.25లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.


పాపిరెడ్డి కాలనీలోని ఖాళీ స్థలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రభుత్వ స్థలాన్ని విక్రయించొద్దు

- బీఆర్ఎస్ నేత రవియాదవ్

గచ్చిబౌలి, మే 18(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ, ఆరంభటౌన్‌షిప్ మధ్యలో ఉన్న ఖాళీ స్థలాన్ని వేలం వేసి విక్రయించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు రవియాదవ్ డిమాండ్ చేశారు. పాపిరెడ్డి కాలనీ పక్కనే సుమారు ఎకరం ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉంది. దీన్ని విక్రయిస్తారనే వార్తల నేపథ్యంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు స్థలాన్ని పరిశీలించారు. కాలనీల మధ్యలో ఉన్న ఖాళీ స్థలం ప్రజలకు ఉపయోగకరంగా ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.


అధ్వానంగా ఉన్న బీకే ఎన్‌క్లేవ్ మలుపు

అధ్వానంగా రహదారి

మియాపూర్, మే 18(ఆంధ్రజ్యోతి): వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే బీకే ఎన్‌క్లేవ్ రహదారి అధ్వానంగా మారింది. చిన్నపాటి చినుకుపడితే రోడ్లు బురదమయంగా మారుతుండడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నూతన రోడ్ల నిర్మాణం చేపట్టాలని స్థానికులు పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో ఈ రహదారిపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. మలుపుల్లో మట్టి కుప్పలు పేరుకుపోగా రోడ్లు ఎగుడుదిగుడుగా ఉండడం, గుంతలమయంగా మారడంతో ప్రయాణం ప్రయాసగా మారుతోంది.



అగ్నిప్రమాదానికి గురైన భవనాలు

అగ్నిప్రమాదానికి గురైన భవనాలకు నోటీసులు

చందానగర్, మే 18(ఆంధ్రజ్యోతి): షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదానికి గురైన రెండు షోరూంలకు జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇటీవల చందానగర్ గంగారం కూడలిలోని సెంట్రో షోరూం, ఆర్‌సీ షోరూంలో అగ్నిప్రమాదం జరగడంతో ఫర్నిచర్, విలువైన వస్తువులు బూడిదయ్యాయి. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ఆరు ఫైర్ ఇంజన్ల సాయంతో రెండు రోజుల పాటు శ్రమించాల్సి వచ్చింది. ఈ రెండు షోరూంలకు సంబంధించిన భవనాల అనుమతి పత్రాలను జీహెచ్ఎంసీకి అందజేయాలని నోటీసులు జారీ చేశారు. నాలుగు రోజుల క్రితం నోటీసులు జారీ చేసినప్పటికీ భవనాల యజమానులు స్పందించలేదని ఏసీపీ నాగిరెడ్డి వెల్లడించారు.


బొడ్రాయికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ


భూసమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం

మియాపూర్, మే 18(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ మదీనాగూడలోని నాభిశిల ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా జరిగింది. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బొడ్రాయికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. కార్యక్రమంలో రఘునాథ్‌రెడ్డి, గౌతమ్‌గౌడ్, ధాత్రినాథ్‌గౌడ్, జనార్ధన్, మల్లేష్ యాదవ్, కృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీనివాసుని కల్యాణం

ఖేల్‌కాలనీ, మే 18(ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం శ్రీనివాసుని దివ్యకల్యాణం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం స్వామివారి శ్రవణం తిరు నక్షత్రం సందర్భంగా ఉదయం విశేషపల పంచామృతాభిషేకం, యాగశాలలో ప్రత్యేక హోమం, అర్చనలు జరుగుతాయన్నారు. సాయంత్రం 7గంటలకు శ్రీనివాసుని దివ్య మంగళ కల్యాణ మహోత్సవం వైభవంగా జరుగుతుందని వారు వెల్లడించారు.

భవ్యాస్ తులసీవనంలో..

హైదర్‌నగర్, మే 18(ఆంధ్రజ్యోతి): భూసమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం భవ్యాస్ తులసీవనంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగ కొనసాగుతున్నాయి. ఆదివారం స్వామివారి రథోత్సవం, స్నపన తిరుమంజనం, శ్రీవారి దివ్యకల్యాణ మహోత్సవం, ముత్యాల పందిరి ఉత్సవం నిర్వహించారు.


కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు

మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

మియాపూర్, మే 18(ఆంధ్రజ్యోతి): మహిళలు తమ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సూచించారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని గౌతమి విద్యా క్షేత్ర పాఠశాలలో కృషినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ.. మహిళలు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ తరచూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఆల్విన్‌కాలనీలో..

హైదర్‌నగర్, మే 18(ఆంధ్రజ్యోతి): రిచ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆల్విన్‌కాలనీ ఫేజ్-2 కమిటీహాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న పలువురికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, వైద్యులు రామకృష్ణారెడ్డి, సృజన రెడ్డి, అమిత్, బి.వెంకటేష్‌గౌడ్, పోశెట్టిగౌడ్, సురభి రమేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

యజమాని ఇంట్లో చోరీ

- పనిమనిషిని అరెస్ట్ చేసిన పోలీసులు

మియాపూర్, మే 18(ఆంధ్రజ్యోతి): యజమాని ఇంట్లో చోరీకి పాల్పడిన పనిమనిషిని మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆమె నుంచి రూ.10లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణ్‌ఖేడ్ మండలం చందకంపల్లి గ్రామానికి చెందిన బాయమ్మ అలియాస్ లక్ష్మి(41) మియాపూర్ మైత్రినగర్ ఫేజ్-1లోని శ్రీశ్రీ టవర్‌లో నివాసం ఉంటున్న కృష్ణకాంత్ ఇంట్లో 10 సంవత్సరాల నుంచి పనిచేస్తుంది. కొన్ని రోజుల క్రితం బీరువా తాళాలు దొంగిలించి 9తులాల బంగారు ఆభరణాలు, 70 తులాల వెండి ఆభరణాలను అపహరించింది. చోరీ చేసిన ఆభరణాలను నారాయణఖేడ్‌లోని ఓ నగల దుకాణంలో విక్రయించేందుకు వెళ్లగా దుకాణం యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకుంది.


పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

నేడు ప్రజావాణి

చందానగర్, మే 18(ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవచ్చు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.


గార్డెన్‌లో పక్షులను వీక్షిస్తున్న వీక్షకులు


కనువిందు చేస్తున్న పక్షులు

బొటానికల్ గార్డెన్‌లో బర్డ్‌వాక్

రాయదుర్గం, మే 18(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బొటానికల్ గార్డెన్‌లో ఆదివారం పక్షుల వీక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని వివిధ ప్రదేశాల నుంచి 18 మంది వీక్షకులు పాల్గొన్నారు. పక్షుల వీక్షణకు వచ్చిన వారికి ప్రాజెక్ట్ మేనేజర్ స్వాగతం పలికారు. వీరు బొటానికల్ గార్డెన్ గురించి, గార్డెన్‌లోని పక్షుల గురించి వివరించారు. బర్డ్‌వాక్‌లో షిక్రా, మగ నెమలి, ఆడ నెమలి, నల్ల యోట్రింత, చిన్న పసరిక, ముఖిపిట్ట, కొంగ, గిజిగాడు, కోకిల, మైన, భ్రమింగు పక్షి, ఎర్ర తిట్టిటి, జనువాయి వంటి పక్షులను వీక్షించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎకో టూరిజం వి.తనూజ, ప్రాజెక్ట్ మేనేజర్ సుమన్, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, ప్లాంటేషన్ మేనేజర్ లక్ష్మారెడ్డి, హెడ్ నేచరలిస్ట్ అఖిల్, డీఆర్ఓ విజయ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.


అందాలను ఒలికిస్తున్న నెమలి


లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జిలో చేరిన వర్షం నీరు


సురభికాలనీలో రోడ్డుపై నిలిచిన నీరు

భారీ వర్షం.. ట్రాఫిక్ ఇబ్బందులు

చందానగర్, మే 18(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆదివారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి 40 డిగ్రీల ఉష్ణోగ్రత కారణంగా ఉక్కపోతతో ఇబ్బందులు పడిన ప్రజలు సాయంత్రం కురిసిన వర్షంతో సేద తీరారు. వర్షం కారణంగా రహదారులపై నీరు నిలవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గంగారం, చందానగర్, తారానగర్, పాపిరెడ్డి కాలనీ, హుడాకాలనీ, గోపీనగర్, మసీదుబండ, గచ్చిబౌలి, నల్లగండ్ల, ఆదర్శనగర్, కొండాపూర్ ప్రాంతాల్లో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లపై భారీగా నీరు నిలిచింది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంలో పలు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.


లింగంపల్లిలో వర్షంలోనే ప్రయాణిస్తున్న వాహనదారులు

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- ఓల్డుబోయినపల్లిలో పార్టీ కార్యాలయం ప్రారంభం

ఓల్డుబోయినపల్లి, మే 18 (ఆంధ్రజ్యోతి): రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఓల్డుబోయినపల్లిలో ఏర్పాటు చేసిన డివిజన్ పార్టీ కార్యాలయాన్ని ఎంపీ ఈటల రాజేందర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయం రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తూ.. హైదరాబాద్ మహానగరంలో పార్టీకి బలమైన పట్టుకొమ్మలా ఉందన్నారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా తామున్నామని భరోసానిచ్చి అండగా నిలిచేందుకే ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం హస్మత్‌పేట చెరువు కట్ట సమీపంలో పేదలు బస్తీలను ఏర్పాటు చేసుకుని జీవిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో ఆ ఇండ్లను కూల్చివేయాలని చూసినప్పుడు వారికి పార్టీ అండగా నిలిచిందని ఈటల గుర్తు చేశారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనతో ప్రజలు, సొంత పార్టీ నాయకులు విసిగిపోయారని, భవిష్యత్తులో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు మనుగడ లేదని ఆయన వెల్లడించారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో 48 డివిజన్‌లను గెలుచుకుని అజేయమైన శక్తిగా ఎదిగిన బీజేపీ.. వచ్చే ఎన్నికల్లో జీహెచ్ఎంసీ పీఠం చేజిక్కించుకోవడం ఖాయమన్నారు. ప్రజల కోసం పోరాడే బీజేపీని ఓటర్లు ఆశీర్వదించాలని ఎంపీ ఈటల కోరారు. అంతకుముందు పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్‌రెడ్డి, తిరుపతియాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

సంపులో పడిన బాలుడు చికిత్స పొందుతూ మృతి

మియాపూర్, మే 18(ఆంధ్ర జ్యోతి): సంపులో పడి గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మియాపూర్ ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లాకు చెందిన కుంచల కళ్యాణ్, జ్యోతి దంపతులు జీవనోపాధి కోసం నగరానికి వచ్చారు. స్టాలిన్ నగర్‌లో నివసిస్తూ కళ్యాణ్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ నెల 16వ తేదీ మధ్యాహ్నం 2 గంటల సమయంలో వారి కుమారుడు ప్రణీత్ ఇంటి ఎదుట ఆడుకుంటున్నాడు. 3 గంటలకు జ్యోతి ఇంట్లో నుంచి బయటకు వచ్చి చూడగా కుమారుడు కనిపించలేదు. ఇంటి ఎదుట ఉన్న సంపులో చూడగా అందులో ప్రణీత్ ఉన్నాడు. వెంటనే బయటకు తీసి సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


ప్రణీత్ (ఫైల్)



జయదర్శిని ఎన్‌క్లేవ్‌లో కుళాయిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, మే 18 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని జయదర్శిని ఎన్‌క్లేవ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలనీలో తీవ్రంగా ఉన్న నీటి ఎద్దడి సమస్య ప్రస్తుతం పరిష్కారమైందని, రాబోయే రోజుల్లో కాలనీలోని మిగతా ప్రధాన సమస్యలన పరిష్కరిస్తామన్నారు. 2023లో తన ఎన్నికల ప్రచారాన్ని ఇక్కడి నుంచే మొదలు పెట్టానని, మీరంతా నిండు మనసుతో ఆశీర్వదించి మెజార్టీతో గెలిపించినందుకు రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్లు పూజారి వసంత, జండా మంజులకుమార్, చింతల్ దేవేందర్ యాదవ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్‌రావు, ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి,ప్రధానకార్యదర్శి మహేందర్‌రెడ్డి, సభ్యులు చిన్నారెడ్డి, కృష్ణకిషోర్ పాల్గొన్నారు.



సత్కారం

మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర మీడియా కన్వీనర్‌గా దూలపల్లికి చెందిన సాగర్‌బాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి నూతన కార్యవర్గంగా ఎన్నికైన వారు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మీసేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని సాగర్‌బాబు అన్నారు.

- పేట్‌బషీరాబాద్, మే 18 (ఆంధ్రజ్యోతి)



ప్రగతినగర్ సిగ్నల్స్ వద్ద కంకర తేలిన రోడ్డు

అధ్వానంగా ప్రగతినగర్ రోడ్డు

నిజాంపేట్, మే 18 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ ప్రధాన రహదారి కంకర తేలి, గుంతల ఏర్పడి అధ్వానంగా తయారు కావడంతో రాకపోకలకు జనం ఇబ్బంది పడుతున్నారు. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే అధికారులు, ప్రజాప్రతినిధులకు రోడ్డుకు మరమ్మతులు చేయించాలనే ఆలోచన రాకపోవడం ప్రజల దౌర్భాగ్యం. గుంతల్లో పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడక ముందే అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



విజేత సూపర్ మార్కెట్ వద్ద ప్రమాదకరంగా ఉన్న గుంత



ప్రశాంతహిల్ కాలనీ వాసులనుద్దేశించి మాట్లాడుతున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

నిజాంపేట్, మే 18 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ 26వ డివిజన్ ప్రశాంతహిల్స్‌లో నాలుగేళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్యకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి పరిష్కార మార్గం చూపించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. దీంతో ప్రశాంతహిల్స్ కాలనీవాసులు శ్రీనివాస్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమ కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రశాంతహిల్స్‌లో ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అల్లాడి మహేష్ గుప్తా, నారాయణరెడ్డి, రామచంద్ర నాయక్, గంగాధర్, మౌళేశ్వరరావు, బాలకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, గౌస్, శ్రీనివాసరావు, శివ, నాగరాజుయాదవ్, శ్రీనివాస్ , ప్రశాంత హిల్స్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

పగిలిన స్లాబ్‌ను పట్టించుకోరా?

పేట్‌బషీరాబాద్, మే 18 (ఆంధ్రజ్యోతి) : పేట్‌బషీరాబాద్‌లో వర్షం నీరు పోవడానికి కాలువను నిర్మించారు. వాటిపై వేసి స్లాబ్ పగిలిపోయి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఆ స్లాబ్ మీదుగా పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల వేసిన స్లాబులే అప్పుడే పగిలిపోతుంటే వర్షాకాలంలో ఏదైనా వాహనం అనుకోకుండా స్లాబ్‌పైకి ఎక్కితే పరిస్థితి ఏమిటని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం స్లాబులు వేయడంతోనే ఇలా పరిస్థితి ఇలా ఉందని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పగిలిన స్లాబ్‌లను తొలగించి కొత్తవి వేయాలని స్థానికులు కోరుతున్నారు.



నత్తనడకన డ్రైనేజీ పనులు!

ఐదు నెలలుగా కొన'సాగుతున్న' వైనం

● రాకపోకలకు సాయినగర్, రామకృష్ణ ఎన్‌క్లేవ్ కాలనీవాసుల అవస్థలు

● ఐదు రోజులుగా రామకృష్ణ ఎన్‌క్లేవ్‌కు నిలిచిన తాగునీటి సరఫరా

నిజాంపేట్, మే 18 (ఆంధ్రజ్యోతి): అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కాలనీల ప్రజలకు శాపంగా మారింది. నత్తనడకన సాగుతున్న డ్రైనేజీ పనుల కారణంగా రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

● నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ పరిధి సాయినగర్‌లో ఐదు నెలల క్రితం డ్రైనేజీ పైప్‌లైన్ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా ఈ కాలనీని ఆనుకొని ఉన్న రామకృష్ణ ఎన్‌క్లేవ్ కాలనీలో కూడా తవ్వకాలు జరిపారు. రోడ్లను తవ్వి మట్టిని ఇళ్ల ముందు గుట్టల్లా పోశారు. దీంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టేందుకు కూడా వీలు లేకుండాపోవడంతో ఇరు కాలనీల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

● ఇలా ఉండగా, రామకృష్ణ ఎన్‌క్లేవ్ కాలనీలో తవ్వకాలు జరుపుతుండగా మంజీరా పైప్‌లైన్ పగిలిపోవడంతో ఐదు రోజులుగా ఆ కాలనీకి నీటి సరఫరా నిలిచిపోయింది.

● సాయినగర్‌లో కొత్తగా వచ్చిన అపార్ట్‌మెంట్ల కోసం ఈ డ్రైనేజీ పైప్‌లైన్ పనులు చేపట్టారు.

● కేవలం ఒక ఎక్స్‌కవేటర్, ఇద్దరు లేదా ముగ్గురు కూలీలతో రోజూ రెండు మూడు గంటలు మాత్రమే పని చేస్తున్నారని, దీంతో పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు. పనులను పర్యవేక్షించాల్సిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో తాము నరకం చవిచూస్తున్నామని సాయినగర్, రామకృష్ణ ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు వాపోతున్నారు.



సాయినగర్‌లో మొరాయించిన ఎక్స్‌కవేటర్



సాయినగర్, రామకృష్ణ ఎన్‌క్లేవ్ కాలనీ మధ్య పూర్తి కాలనీ డ్రైనేజీ పనులు



రామకృష్ణ ఎన్‌క్లేవ్ కాలనీలో ఇళ్ల ముందు మట్టికుప్పలు

ప్రణాళిక లేకుండా పనులు



మా కాలనీ కోసం డ్రైనేజీ పైప్‌లైన్ వేయడం లేదు. మా పైప్‌లైన్ బాగానే ఉంది. కొత్తగా వచ్చిన అపార్టుమెంట్లు కోసం మా కాలనీ నుంచి డ్రైనేజీ పైప్‌లైన్ వేస్తున్నారు. సరైన ప్రణాళిక లేకుండా పనులు చేపడుతున్నారు. దీంతో మా కాలనీ ప్రజలు తాగునీటికి, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం.

- చంద్రమౌళి, రామకృష్ణ ఎన్‌క్లేవ్ కాలనీ

వర్షాకాలం పూర్తయ్యే వరకు తవ్వకాలు ఆపేయాలి



ఒక ఎక్స్‌కవేటర్‌తో పనులు చేస్తున్నారు. అది కూడా తరచూ మొరాయిస్తోంది. కూలీలు కూడా ఇద్దరు ముగ్గురే పని చేస్తున్నారు. వారికి సరైన పనిముట్లు ఇవ్వడం లేదు. దీంతో పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయి. రోడ్లు తవ్వితే మరింత సమస్య వస్తుంది. కాబట్టి వానా కాలం పూర్తయ్యే వరకు పనులు నిలిపివేస్తే బాగుంటుంది.

- రవికుమార్, రామకృష్ణ ఎన్‌క్లేవ్ కాలనీ

బీరుకు తగ్గిన డిమాండ్!

● జిల్లాలో గతేడాది మార్చి, ఏప్రిల్ కంటే ఈసారి తగ్గిన వినియోగం

● ధరలు పెరగడమే కారణం!



పేట్‌బషీరాబాద్, మే 18 (ఆంధ్రజ్యోతి): ఎండలు మండుతున్నాయి. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు శీతల పానీయాలు, చల్లని జ్యూస్‌లు తాగేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. మద్యం ప్రియులైతే చల్లని బీర్లు తాగుతూ ఉపశమనం పొందున్నారు. విస్కీ, బ్రాందీలను తాగే వారు సైతం ఈ వేసవిలో చల్లటి బీర్లను తాగేందుకు మొగ్గుచూపుతారు. ఈ నేపథ్యంలో మిగతా కాలాలతో పోలిస్తే ప్రతీ సంవత్సరంలో వేసవిలో బీర్లకు ఎక్కువ డిమాండ్ ఉంటోంది. అయితే, ఆశ్చర్యకరంగా గత రెండు నెలలుగా మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో బీర్ల అమ్మకాలు తగ్గాయి. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ సంవత్సరం బీర్లు అమ్మకాలు తగ్గాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

●మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఈ స్టేషన్ల పరిధిలో 114 మద్యం షాపులు, 95 బార్లు, 52 కో-ఆపరేటివ్ సొసైటీలు, 44 టీపీటీ దుకాణాలు ఉన్నాయి.

●2024 మార్చిలో బీర్లు 3,45,287 కేసులు, ఏప్రిల్‌లో 3,38,473 కేసులను మద్యం షాపుల వారు విక్రయించగా, ఈ ఏడాది మార్చిలో 2,05,599, ఏప్రిల్‌లో 3,03,299 కేసుల బీర్లు అమ్మకాలు జరిగాయని అధికారులు తెలిపారు.

● 2024, 2025 సంవత్సరాల్లో మార్చి నెలల్లో బీర్ల అమ్మకాల్లో తేడా 1,39, 688 కేసులు ఉండగా, ఏప్రిల్ 2024లో, 2025 ఏప్రిల్ 35,174 అమ్మకాలు జరిగాయి.

● రేట్లు పెరగడంతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించిన నేపథ్యంలో జిల్లాలోని మద్యం షాపుల్లో బీర్ల అమ్మకాలు తగ్గినట్టు తెలుస్తోంది.

ప్లాటులో అక్రమ నిర్మాణాలను తొలగించండి

● ఉప కమిషర్‌కు బాధితుల విజ్ఞప్తి

కుత్బుల్లాపూర్, మే 18 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ భాగ్యలక్ష్మి కాలనీలోని తమ ప్లాటును ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా చేసిన నిర్మాణాలను తొలగించాలని బాధితులు ఉప కమిషనర్ నర్సింహను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు పూల సుబ్బారాయుడు, పూల నాగమ్మ మాట్లాడుతూ, భాగ్యలక్ష్మికాలనీ సర్వే నెంబర్ 239/7లోని 343 నెంబర్‌లోని ప్లాటును తమ తల్లి పూల సంజమ్మ 1968లో కొన్నారని, తాము ప్రస్తుతం నంద్యాల జిల్లా బనగానపల్లెలో ఉంటున్నామన్నారు. అయితే తమ ప్లాటును గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించి ప్రహరీ నిర్మించారని, అందులో దేవుళ్ల విగ్రహాలు పెట్టి ఎవరు రాకుండా చేస్తున్నారని తెలిపారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అవిజ జేమ్స్, నక్క ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు

కార్మికుల కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే

● మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు

నిజాంపేట్, మే 18 (ఆంధ్రజ్యోతి) : కార్మికులు, కర్షకుల కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమేనని సీపీఐ మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు అన్నారు. బాచుపల్లి మండల సీపీఐ నాయకుడు పాలబిందెల శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా ప్రస్తుతం కార్మికులు జీవనం దుర్భరంగా ఉందన్నారు. పాకిస్తాన్, భారత దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ నెల 20న జరగాల్సిన దేశ వ్యాప్త సమ్మె జూలై 9వ తేదీకి వాయిదా పడిందన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాచుపల్లి మండల కార్యదర్శిగా పాలబిందెల శ్రీనివాస్‌ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా 15 మందితో మండల కమిటీని నియమించారు. సమావేశంలో సీపీఐ, కార్మిక నాయకులు ఆశి యాదయ్య, శ్యామ్, బాలకృష్ణ, దుర్గయ్య, నర్సమ్మ, భాగమ్మ, అమృతమ తదితరులు పాల్గొన్నారు.



మాధవి, మానస

తల్లి, కుమార్తె అదృశ్యం

హైదర్‌నగర్, మే 18 (ఆంధ్రజ్యోతి): ఓ వివాహిత కుమార్తెతో కలిసి అదృశ్యమైంది. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ తులసినగర్‌లో వాస శ్రీనివాస్, మాధవి దంపతులు కుమార్తె మానసతో కలిసి సెయింట్ జోసెఫ్ స్కూల్‌కు సమీపంలో నివాసముంటున్నారు. ఈ నెల 17న డబ్బు విషయంలో భార్యభర్తలు గొడవపడ్డారు. ఈ క్రమంలో ఆదివారం మాధవి, కుమార్తె మానసను తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లింది. శ్రీనివాస్ భార్యకు ఫోన్ చెయ్యగా స్విచ్‌ఆఫ్ వచ్చింది. దీంతో భార్య, కుమార్తె కనిపించడం లేదని భర్త శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నిఘా నేత్రాలు నిద్రపోతున్నాయ్!

● నిర్వహణ పట్టించుకోని అధికారులు

● ప్రగతినగర్‌లో పని చేయని సీసీ కెమెరాలు

● ఏదైనా నేరం, ఘోరం జరిగితేగానీ స్పందించరా అంటున్న ప్రజలు



బతుకమ్మ కుంట వద్ద తుప్పు పడుతున్న సీసీ కెమెరాలు




మూడు కోతుల చౌరస్తాలో చెట్ల పొదల్లో తలదాచుకున్న కెమెరాలు

నిజాంపేట్, మే 18 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకంగా మారాయి. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని పోలీసు అధికారులే చెబుతున్నారు. ప్రగతినగర్ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం కాక ముందు గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడే ఎక్కడా లేని విధంగా ప్రజల రక్షణ కోసం పెద్ద సంఖ్యలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే, మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడిన తర్వాత ప్రజల భద్రతను గాలికొదిలేసిన అధికారులు సీసీ కెమెరాల నిర్వహణను పట్టించుకోవడం మానేశారు..

అధికారులకూ తెలియదు !

ప్రగతినగర్ ప్రధాన రహదారితో పాటు పలు కూడళ్లలో ఉన్న సీసీ కెమెరాలు పని చేయడం లేదు. ప్రధానంగా బతుకమ్మకుంట దగ్గర నుంచి మొదలైన సీసీ కెమెరాలు.. మూడు కోతుల చౌరస్తా, ఎలిఫెంట్ చౌరస్తా, కాకతీయ హిల్స్ వద్ద... నాలుగు వీధులను కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే, వీటిలో ఏ ఒక్క కెమెరా కూడా పని చేస్తున్న దాఖలాలు లేవు.ఇవి పని చేయడం లేదనే విషయం కార్పొరేషన్ అధికారులు, పోలీసులకు కూడా తెలియదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారిపై నిఘా బాధ్యత ఏది ఎవరిది..? ఏదైనా ప్రమాదం, నేరం జరిగితే గానీ పోలీసులకు ఈ కెమెరాలు గుర్తుకు రావా అని ప్రగతినగర్ వాసులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని పోలీసు అధికారులు, కార్పొరేషన్ అధికారులు ప్రగతినగర్‌లోని సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించి నిరంతరం పని చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఎలిఫెంట్ చౌరస్తాలో పనిచేయని మూడు కెమెరాలు



ఆకాశం వైపు చూస్తున్న మరో కెమెరా



కాకతీయ హిల్స్ చౌరస్తాలో కనెక్షన్ కట్ అయిన కెమెరా

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



పరశురాములు (ఫైల్)

పేట్‌బషీరాబాద్, మే18 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా, బీబీపేట్ గ్రామానికి చెందిన వేముల పరశురాములు (36), లత దంపతులు వేసవి సెలవులు రావడంతో పిల్లలను తీసుకుని ఓల్డ్ అల్వాల్‌లోని లత సోదరుడు రామకృష్ణ ఇంటికి వచ్చారు. పరశురాములు ఈనెల 17 (శనివారం)న పనిపై బయటకు వెళ్లి బయటకు వెళ్లి తిరిగి రాలేదు.

దీంతో భార్య ఆదివారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇలా ఉండగా, సాయంత్రం 4 గంటలకు కేవీరెడ్డినగర్ సమీపంలో రోడ్డు పక్కన పరశురాములు చనిపోయి ఉండగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతుడి భార్యకు సమాచారం ఇచ్చారు. పరశురాములుకు కల్లు తాగే అలవాటు ఉందని, రెండు రోజుల నుంచి తిండి తినకపోవడంతో చనిపోయి ఉండవచ్చని మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.